ముక్కోటి శోభ

- వైకుంఠ ఏకాదశితో ప్రత్యేక పూజలు
- భారీగా తరలివచ్చిన భక్తులు



మక్తల్ : వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

కాటన్‌మిల్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక అంకరణలో వేంకటేశ్వరస్వామి

మక్తల్, డిసెంబర్ 23 : మక్తల్ మండలంలో శనివారం ఆలయాల్లో వైకుంఠశోభ నెలకొన్నది. వైష్ణవ ఆలయాల్లో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని పస్పుల కృష్ణానది తీరంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు నదిలో పుణ్యస్నానాలను ఆచరించారు.

పాలమూరులో..

పాలమూరు, డిసెంబర్ 23 : వైకుంఠ ఏకాదశి సందర్భంగా జిల్లాలోని ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. భక్తులు వేకువజాము నుంచే ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. జిల్లా కేంద్రంలోని సింహగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో, పిల్లలమర్రి వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు పూజలు చేశారు. శ్రీవారిని ఉత్తరద్వారం ద్వారా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గోవింద నామస్మరణాలతో ఆలయాలు మార్మోగాయి.

మరికల్‌లో..

మరికల్, డిసెంబర్ 23 : మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో శనివారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని అమ్మవారి దర్శనాన్ని ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు వైకుంఠద్వార దర్శనం ద్వారా అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ మండలంలో..

కృష్ణ, డిసెంబర్ 23 : మండలంలోని ఆలయాల్లో శనివారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుడెబల్లూర్‌లో స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకం, అలంకారం, వైకుంఠ ద్వారం పూజ, ఆరాధన నిర్వహించారు.

నారాయణపేటలో..

నారాయణపేట రూరల్, డిసెంబర్ 23 : ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని పేట పట్టణంలోని శ్రీఅనంతశయన ఆలయంలో శ్రీపద్మనాభస్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేశారు. అలాగే భక్తులకు ఉత్తరద్వార దర్శనం కల్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే ఏక్లాస్‌పూర్ బాలాజీస్వామి ఆలయంలో స్వామివారిని ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

జడ్చర్ల/మిడ్జిల్/రాజాపూర్, డిసెంబర్ 23 : వైకుంఠ ఏకాదశిని జడ్చర్ల నియోజకవర్గ ప్రజలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా జడ్చర్ల నియోజకవర్గంలోని వైష్ణవ ఆలయాల్లో భక్తులు ఉత్తరద్వారము ద్వారా స్వామివార్లను దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం తెల్లవారు జామున నుంచే భక్తులు జడ్చర్లలోని వేంకటేశ్వరస్వామి ఆలయం, మండలంలోని గంగాపూర్‌లోని శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయాల్లో ఉత్తరద్వారము ద్వారా భక్తులు స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉత్తరద్వార దర్శనంకోసం వచ్చే భక్తులకు ఆలయాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సీఐ రమేశ్‌బాబు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అలాగే బాదేపల్లిలోని శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో శనివారం ఉదయం నుంచే భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా జడ్చర్లలోని లక్ష్మీవేంకటేశ్వర స్వామిని ఉత్తద్వారము ద్వారా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మిడ్జిల్ మండల కేంద్రంతోపాటు బోయిన్‌పల్లి, వేముల, కొత్తపల్లి, రాణిపేట మసిగుండ్లపల్లి, చిల్వేర్, దోనూర్ తదితర గ్రామాల్లోని పలు దేవాలయాల్లో ముక్కొటి ఏకదశి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో వేంకటేశ్వర్‌స్వామి ఆలయంలో భక్తులు తెలవారుజామున ఉత్తర ద్వారం నుంచి స్వామి వారిని దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి పర్వాదినాన్ని పురస్కరించుకోని మండలంలోని రంగారెడ్డిగూడ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్త శ్రీనివాసురెడ్డి, మాజీ జెడ్పీటీసీ హైమావతి బాల్‌రెడ్డి, సర్పంచ్ రాధిక వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, డిసెంబర్ 23 : మండల కేంద్రంతోపాటు మండలంలోని లక్ష్మిపల్లి, చిన్నరాజమూర్ గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులకు వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. శనివారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకోని ఆలయాల్లో స్వామివారు భక్తులకు ఉత్తర ద్వారంలో దర్శనం ఇచ్చారు.

జడ్చర్ల : వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఉత్తద్వారం ద్వారా దర్శనం చేసుకోవడానికి క్యూలైన్లో నిలుచున్న భక్తులు

జిల్లా కేంద్రంలో స్వామివారికి పల్లకీసేవ నిర్వహిస్తున్న భక్తులు

స్వామివారికి పల్లకీ సేవను నిర్వహిస్తున్న భక్తులు

గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం

- నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పర్ణికరెడ్డి

ధన్వాడ, డిసెంబర్ 23 : పార్టీలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. శనివారం ఆమె మండలంలోని చర్లపల్లిలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించిన పల్లె దావఖాన, మడిగేలమూలతండాలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనం, సింగిల్ విండో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్టీలకతీతంగా అందరూ కలిసికట్టుగా గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమాల్లో ధన్వాడ జెడ్పీటీసీ విమలాదేవి, ఎంపీపీ పద్మిభాయ్, వైస్ ఎంపీపీ రాజేందర్‌రెడ్డి, విండో అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, మాజీ అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, సర్పంచులు రాములు, దామోదర్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకటమ్మ, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవోవిజ యలక్ష్మి, ఈవోపీవెం కటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

బేతని ఎం.బీ. చర్చిలో క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ కానుకలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్లటౌన్, డిసెంబర్ 23 : క్రిస్మస్ పురస్కరించుకొని శనివారం జడ్చర్లలోని బేతని ఎం.బీ. చర్చిలో మినీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేద క్రైస్తవులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న క్రిస్మస్ కానుక దుస్తులను శనివారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పంపిణీ చేశారు. అంతకు ముందు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి కేక్‌కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులమత బేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా సమానత్వంతో జీవనం కొనసాగించాలన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషంగా జీవించేలా యేసుక్రీస్తు దీవెనలు ఉండాలని అకాంక్షించారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వం తరపున క్రైస్తవుల కోసం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, కౌన్సిలర్ రాజు, నియోజకవర్గ పాస్టర్ల సంఘం అధ్యక్షుడు విలియంబూత్, రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, చర్చి కమిటీ సభ్యులు, పాస్టర్లు, పాల్గొన్నారు.

క్రైస్తవుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), డిసెంబర్ 23 : క్రైస్తవులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని శనివారం చిన్నచింతకుంటలోని ఎంఎస్ గార్డెన్‌లో పేద క్రైస్తవులకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే నూతన దుస్తులు పంపిణీ చేశారు. అలాగే కేక్‌కట్ చేసి మత పెద్దలకు తినిపించారు. అనంతరం ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన విందులో స్వయంగా ఎమ్మెల్యే భోజనం వడ్డించారు.

రాష్ట్రస్థాయి టోర్నీలో క్రీడాకారుల ప్రతిభ

మహబూబ్‌నగర్ టౌన్, డిసెంబర్ 23 : కామారెడ్డిలో శనివారం నిర్వహించిన అంతర్ జిల్లా క్రాస్‌కంట్రీ టోర్నీలో మహబూబ్‌నగర్ జిల్లా క్రీడాకారులు పతకాలు సాధించారు. మహిళా విభాగంలో జిల్లాకు చెందిన మహేశ్వరి 10 కిలోమీటర్ల పరుగుపందెంలో 38 నిమిషాల 36 సెకండ్లలో పూర్తి చేసి బంగారు పతకం సాధించింది. షాహీన్ 9వ స్థానం లో నిలువగా, బాలుర విభాగంలో కార్తీక్ 9వ స్థానంలో నిలిచాడు. రాష్ట్ర టోర్నీ పతకాలు సాధించడంపై జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి శరత్‌చంద్ర, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆనంద్, కోచ్‌సు నీల్‌అ భినందించారు.

సాఫ్ట్‌బాల్ టోర్నీలో రన్నర్‌గా..

హన్మకొండలో శనివారం జరిగిన రాష్ట్ర సాఫ్ట్‌బాల్ టోర్నీలో జిల్లా బాలికల జట్టు రన్నర్‌గా నిలిచింది. రాష్ట్రస్థాయి టోర్నీలో రెండో స్థానంలో నిలువడంపై ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రమేశ్‌బాబు, వ్యాయామ ఉపాధ్యాయులువే ణుగోపాల్, నాగరాజు అభినందించారు.

జాతీయస్థాయిలో ప్రతిభ చాటాలి

ధన్వాడ, డిసెంబర్ 23 : విద్యార్థులు క్రీడల్లో జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా గిరిజన గురుకులాల రీజనల్ కో-ఆర్డినేటర్ నాగార్జునరావు సూచించారు. శనివారం ఆయన మండలంలోని కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈనెల 19 నుంచి 22వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం గురుకుల విద్యాలయంలో క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నెట్‌బాల్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో అండర్-14 విభాగంలో ఎనిమిది మంది బంగారు పతకం సాధించారు. అలాగే అండర్-17 విభాగంలో ఏడుగురు రజత పతకం సాధించారు. విజేతలను ఆర్సీవో నాగార్జునరావు అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజారాం, వైస్ ప్రిన్సిపాల్ సురేశ్‌రావు, నెట్‌బాల్‌కో చ్, ఫిజికల్ డైరెక్టర్‌రా మ్మోహన్‌గౌడ్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Kalwakurthy కి చెందిన Arsoju Vijaya W/o Veerachary, aged 40 years, Occ: House wife, R/o H.No.5-69, Gandhinagar, Kalwakurthy Mandal, Nagarkurnool Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇచ్చి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (6) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతర రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Residential house plot No.38 an extent of 180 Sq.yards, Plot No.37 an extent of 149.83 Sq.yards, in Sy.No.152, 153/AA, total extent 329.83 Sq.yards, situated within the limits of Kalwakurthy Village & Mandal, Mahabubnagar Dist. **Bounded by: East:** 30 ft. Road **West:** 25 ft. Road, **North:** 25 ft. Road, **South:** Plot No.39, 40.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Kadampally Village కి చెందిన Kothapally Srinivas S/o Venkataiah, aged 27 years, Occ: Agriculture, R/o H.No.1-39, Kadampally Village, Kosgi Mandal, Narayanpet Dist. **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇచ్చి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Open house plot No.5, an extent of 249.33 Sq.yards, (208.46 Sq.mtrs) in Sy.Nos.31/AA/2, 32/1, 32/2, DTLP No.08/2023/DTCPO/ NRPT Phase-1 situated within the limits of Kadampally Village, Kosgi Mandal, Narayanpet Dist. **Bounded by: East:** 33 ft. Road & land of others, **West:** Plot No.6 & 7, **North:** Land of others, **South:** Plot No.4

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

క్రిస్మస్ కానుకల పంపిణీ

ఊట్కూర్, డిసెంబర్ 23 : క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం తాసీల్దార్ కార్యాలయం వద్ద క్రిస్మస్ కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పండుగలకు ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 140 మందికి క్రిస్మస్ కిట్లను పంపిణీ చేశామని తాసీల్దార్ శివశ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, వైస్ ఎంపీపీ ఎల్లాగౌడ్, సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

జిరాక్స్ మిషన్, బ్యాగుల పంపిణీ

విద్యార్థులకు బ్యాగులను అందజేస్తున్న రామకృష్ణారెడ్డి

పాలమూరు, డిసెంబర్ 23 : మహబూబ్‌నగర్ రూరల్ మండలం కోటకదిర ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు శనివారం అమెరికా తెలుగు అసోసియేషన్ (ఆటా) ఆధ్వర్యంలో జిరాక్స్ మిషన్, విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఆటా సెక్రటరీ రామకృష్ణారెడ్డి రూ.50వేల విలువ గల దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంత ఎదిగినా సొంత ఊరిని మరిచిపోవద్దని, ఆర్థికంగా నిలదొక్కుకున్న వారు ప్రభుత్వ బడులకు బాసటగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం హరినాథ్, సర్పంచ్ మల్లురమ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ మహ్మద్, ఉపాధ్యాయులు సురేఖ, మహ్మద్‌భాషా, మంజుల, అనిత, రాజశేఖర్‌గౌడ్ ఉన్నారు.

కొనుగోలుకు బిల్లులు తీసుకోవాలి

మహబూబ్‌నగర్, డిసెంబర్ 23 : వస్తువులు కొనుగోలు చేసినప్పుడు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం కన్వీనర్ బాల్‌లింగయ్య అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బాల్‌లింగయ్య మాట్లాడారు. మోసపూరితమైన కాల్స్ తదితర మాధ్యమాల ద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడంతో మోసపోతున్నారని తెలిపారు. సైబర్‌క్రైం వల్ల మోసాలు ఎక్కువయ్యాయని, అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందన్నారు. ప్రతి వస్తువును ఎంఆర్‌పీ ధర కంటే అధికంగా కొనుగోలు చేయకూడదని తెలిపారు. కార్యక్రమంలో డీఐవో సత్యనారాయణ మూర్తి, బాలుయాదవ్, ప్రవీణ్, బాలప్రసాద్, విజయ్‌కుమార్, స్వప్న, దీపిక రవి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

జడ్చర్ల, డిసెంబర్ 23 : జడ్చర్ల మండలంలోని నసరుల్లాబాద్‌లో శనివారం సీసీరోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ ప్రణీల్‌చందర్ ప్రారంభించారు. గ్రామంలోని నూతనంగా నిర్మించిన శివాలయం చుట్టూ బండ్లు తిరగడానికి వీలుగా సీసీనిర్మాణం చేస్తున్నారు. రూ.2లక్షల గ్రామ పంచాయతీ నిధులతో ఈ సీసీరోడ్డు పనులను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో గత ఆదివారం రూ.7.50లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటికే 60శాతం అండర్‌డ్రైనేజీ పూర్తియిందని మిగిలిన దానిని పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వాతినరేందర్, వార్డు సభ్యులు బుజ్జయ్య, రాఘవేందర్, వెంకటేశ్ ఉన్నారు.

శ్మశాన వాటిక తలుపులు చోరీ

నవాబ్‌పేట, డిసెంబర్ 23 : మండలంలోని పుట్టోనిపల్లి తండా గ్రామ పంచాయతీ శ్మశాన వాటిక రూముల డోర్లను శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు అపహరించుకుపోయారు. ఈ సంఘటనపై సర్పంచ్ తరుణ్‌నాయక్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సర్పంచ్ కథనం మేరకు శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు శ్మశాన వాటికలోకి చొరబడి తలుపులతోపాటు పల్లెప్రకృతి వనానికి గల ఫెన్సింగ్ వైరును కూడా దొంగిలించినట్లు తెలిపారు. వాటి విలువ సుమారుగా రూ.40వేలు ఉంటుందని సర్పంచ్ తరుణ్‌నాయక్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

పంటమార్పిడితో చీడ పీడల నివారణ

మూసాపేట, డిసెంబర్ 23 : పంటమార్పిడితో చీడ పీడల నివారణ చేయొచ్చని శాస్త్రవేత్తలు వాణీశ్రీ, భరత్‌భూషన్ సూచించారు. మూసాపేట రైతువేదికలో శనివారం క్లస్టర్ స్థాయిలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు పంటమార్పిడిపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాజేందర్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, శెట్టిశేఖర్, రైతులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులు కాపాడాలి

నారాయణపేట టౌన్, డిసెంబర్ 23 : వినియోగదారుల హక్కులను కాపాడాలని జెడ్పీ సీఈవో శైలజ, డీసీఎస్‌వో పద్మనళిని అన్నారు. శనివారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో ఉచిత ప్రకటనలను చూసి మోసపోరాదన్నారు. సులువైన పాస్‌వర్డ్‌లను పెట్టుకోరాదని, ఓటీపీలు ఇతరులతో పంచుకోరాదన్నారు. ఏదైనా వస్తువును కొనుగోలు చేసినప్పుడు వస్తువు తయారీ, చిరునామా, గడువుతేదీ తదితర పూర్తి వివరాలు సరిచూసుకోవాలన్నారు. డిజిటల్ పేమెంట్‌లు జరిపే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. మోసానికి గురైతే కంజ్యూమర్ ఫోరంలో ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో డీసీఎస్‌వో పద్మనళిని, డీఏవో జాన్‌సుధాకర్, కంజూమర్ ఆర్గనైజర్లు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

ఉత్తమ రైతులకు సన్మానం

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 23 : జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ భారతి ఆధ్వర్యంలో ఉత్తమ రైతులను ఘనంగా సన్మానించారు. శనివారం పట్టణంలోని శ్రీనివాస కాలనీ కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో గ్రామ భారతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరుణకర్‌గౌడ్ రైతులను సన్మానించి మాట్లాడారు. రైతులు పరస్పర సహకారంతో మార్కెటింగ్ అవకాశాలను మెరుగుపరుచుకోవాలన్నారు.

కార్గో పార్సిళ్లు రావడం లేదని నిరసన

మహబూబ్‌నగర్ టౌన్, డిసెంబర్ 23 : మహబూబ్‌నగర్ ఆర్టీసీ బస్టాండ్‌లో నారాయణపేట, మఖ్తల్, వనపర్తి, దేవరకద్ర, కోడంగల్‌తోపాటు వివిధ ప్రాంతాలకు సెల్‌ఫోన్లను కార్గో సర్వీస్ ద్వారా డీలర్లు పంపిస్తున్నారు. ఆయా ప్రాంతాలకు సెల్‌ఫోన్లు పంపిస్తుండగా, పంపించిన స్థలానికి చేరడం లేదని మహబూబ్‌నగర్ మొబైల్ ఫోన్స్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న కార్గో సర్వీస్ ఎదుట నిరసన తెలిపారు. తాము పంపించిన సెల్‌ఫోన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఆర్టీసీ డీఎం సుజాతను వివరణ కోరగా పార్సిళ్లు మిస్సయ్యాయా, మరెక్కడైనా ఉన్నాయా అనేది విచారణ చేసి న్యాయం చేస్తామని తెలిపారు.

కేసుల పరిష్కారానికి చొరవ చూపాలి

మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి భాస్కర్‌రెడ్డి

నారాయణపేట, డిసెంబర్ 23 : కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని హైకోర్టు న్యాయమూర్తి భాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా కోర్టును ఆయన సందర్శించగా, కలెక్టర్ శ్రీహర్ష, ఎస్పీ యోగేశ్‌గౌతమ్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి కోర్టులోని పలు చాంబర్లను పరిశీలించారు. జిల్లా కోర్టులో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం 105 మంది సిబ్బందికి గానూ 48 మంది మాత్రమే ఉన్నారని, కోస్గి కోర్టు పరిధిలో స్టెనో లేదని, కోర్టు భవనం శిథిలావస్థకు చేరిందని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ తెలిపారు. ఇందుకు స్పందించిన హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ త్వరలో కొత్త నియామకాల కోసం నోటిఫికేషన్ ప్రకటించే అవకాశం ఉందన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అంతకుముందు బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తిని శాలువా, గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్, జూనియర్ సివిల్ జడ్జీలు ఉమర్, జాకియా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

నారాయణపేట, డిసెంబర్ 23 : ప్రతి ఒక్కరూ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో ఆపరేషన్ స్మైల్-10 నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఆపరేషన్ స్మైల్-10 విజయవంతానికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలను బాధ్యతగా తల్లిదండ్రులు బడికి పంపించాలని కోరారు.

పట్టణంలో మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టీస్(ఎంపీజే) అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేద ముస